క్లుప్తంగా

20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

హాలియా: అనుముల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ తక్కెళ్లపల్లి సైదులు అదే గ్రామానికి చెందిన మహేష్ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు సోమవారం రాత్రి దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ తక్కెళ్లపల్లి సైదులుపై కేసు నమోదు చేశారు. రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఎండీ ముక్తార్ హెచ్చరించారు. దాడుల్లో ఆర్ఐ సీఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు బానిస కావొద్దు

మిర్యాలగూడ అర్బన్ : చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తపడాలని టూ టౌన్ సీఐ నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాలలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మత్తు వల్ల కలిగే నష్టాలు, వాటికి బానిస కాకుండా తీసుకునే జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం సైబర్ క్రైం, షీటీం , డయల్ 100ల ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల కబడ్డీ క్రీడాకారులకు శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవనామి కన్‌స్ట్రక్షన్ వారి సహకారంతో క్రీడాదుస్తులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వసంతకుమార్, హిమవంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి, సమత, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

హాలియా : పాఠశాల స్థాయి నుంచి క్రమ శిక్షణతో చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని శ్రీ సత్యసాయి సేవా సమితి చైర్‌పర్సన్ సువర్ణ అన్నారు. శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అనుముల మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, ప్యాడ్లు తదితర సామగ్రిని ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం అబ్బిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : ఈ నెల 12న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'హలో బీసీ.. ఛలో ఢిల్లీ' కార్యక్రమ పోస్టర్‌ను విద్యార్థి సంఘం సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నాయకులు శ్రీనువాస్, రవి, రవితేజ నాయక్, రవినాయక్ తదితరులున్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

దేవరకొండ : దేవరకొండ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. ఇటీవల నకిరేకల్‌లో నిర్వహించిన 38వ షాటోకాన్ కరాటే పోటీల్లో అసోసియేషన్ తరఫున పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులను మంగళవారం అసోసియేషన్ భవనంలో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్‌వీటీ, సర్వయ్య, ఉమా మహేష్, నాగరాజు, మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం కమిటీ ఎన్నిక

చింతపల్లి : బీజేవైఎం చింతపల్లి మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుందేళ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా గజ్జె అభినవ్‌లను నియమించినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను బీజేపీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

డీపీఆర్‌ని ఆమోదించాలి

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ని వెంటనే ఆమోదించి సాగునీటిని అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఈ నెల 9న నల్లగొండలో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెరికె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తూము దాటని ఏఎమ్మార్పీ నీరు

- ప్రధాన కాల్వలో తగ్గిన నీటి ప్రవాహం
- నీటి విడుదలను పెంచి.. షెడ్యూల్ ప్రకటించాలని రైతుల డిమాండ్



డి-22 గేటు ఎత్తి ఉన్నా తూముకు నీరు చేరకపోవడాన్ని పరిశీలిస్తున్న రైతులు

గుర్రంపోడు : నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నా.. ఏఎమ్మార్పీ కాల్వకు మాత్రం పూర్తి స్థాయిలో నీరు ఇవ్వడం లేదు. ప్రధాన కాల్వలో నీటి ప్రవాహం లేక డిస్ట్రిబ్యూటరీలకు నీరు అందడం లేదు. దీంతో ఈసారి ఆగస్టులోనే సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో సాగుకు సిద్ధపడుతున్న రైతాంగానికి నిరాశే ఎదురవుతోంది. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి.. బోర్లలోనూ నీరందక వరి నార్లు ముదురుతున్న తరుణంలో ఏఎమ్మార్పీ కాల్వల నీరు వస్తే నార్లు బతుకుతాయని రైతులు భావిస్తున్నారు. కానీ ఏఎమ్మార్పీ నీటి విడుదల షెడ్యూల్ కూడా ప్రకటించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. నీటి విడుదల విషయంలో అధికారికంగా ఎలాంటి ఆదేశాలు లేవని చెబుతున్న అధికారులు అన్ని డిస్ట్రిబ్యూటరీల గేట్లను ఎత్తారు. కానీ ఒక్క తూముకు కూడా నీరు చేరడం లేదు.

ఏకేబీఆర్‌లో సరిపడా నీరు లేకనే..

అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(ఏకేబీఆర్)లో 1.5 టీఎంసీల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 0.7 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. దీని వల్ల సరిపడా నీటి ఒత్తిడి లేక ప్రధాన కాల్వలో ప్రవాహం పెరగడం లేదు. ప్రధాన కాల్వలో 1200 క్యూసెక్కుల ప్రవాహం ఉంటేనే అన్ని డిస్ట్రిబ్యూటరీలకు నీరు చేరుతుంది. ప్రస్తుతం గుర్రంపోడు డివిజన్ పరిధిలో 500 నుంచి 600 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి మించడం లేదు. ఈ నీరు ఏఎమ్మార్పీ పరిధిలో డి- 37 మినహా ఏ తూముకూ సరిపడా చేరడం లేదు. పుట్టంగండి వద్ద మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్లే ఏకేబీఆర్‌లో సరిపడా నీరు చేరడం లేదని తెలుస్తోంది. మోటార్లు పనిచేయడం లేదన్న సమాచారం రైతులకు తెలియకుండా ప్రధానకాల్వకు నీటి విడుదల జరుగుతున్నందున నీటి మట్టం పెరగడం లేదని అధికారులు మభ్యపెడుతున్నారని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వకు నీటి విడుదలను పెంచి అన్ని డిస్ట్రిబ్యూటరీలకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

తూములకు నీరు చేరడం లేదు



ఏఎమ్మార్పీలో డి-22కి నీరు ఎక్కడం లేదు. నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొప్పోలు గ్రామ కాల్వలోకి చుక్క నీరు చేరలేదు. ఇక చివరి భూములకు నీరు చేరేదెప్పుడో అధికారులకే తెలియాలి. మంగళవారం సాయంత్రం కూడా డి-22 వద్దకు వద్ద చూస్తే గేటు ఎత్తి ఉన్నా నీరు తూము దాటడం లేదు.

– తిరుగుడు రాంరెడ్డి రైతు కొప్పోలు

నీటి విడుదలపై ఆదేశాలు లేవు

ఏఎమ్మార్పీ నీటి విడుదలకు సంబంధించి మాకు ఎలాంటి ఆదేశాలు అందలేదు. నీటి విడుదల అంతా అంగడిపేట డివిజన్ అధికారులు, ఉన్నతాధికారుల పరిధిలో ఉంటుంది. ప్రధాన కాల్వలో నీటి ప్రవాహం పెరగగానే తూములకు నీరు అందుతుంది. రైతులు సంయమనం పాటించాలి.

– ఆనందరావు, ఏఎమ్మార్పీ ఈఈ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్



దామరచర్లలో నీటి సంపును పరిశీలిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు

మిర్యాలగూడ : ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, డ్రైనేజీల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. ప్రజలు తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికుల నివాస ప్రాంతాన్ని పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, మండల వైద్యాధికారి నాగేశ్వర్‌రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



నాగేశ్వరరావు

నిడమనూరు: తిరుమలగిరి(సాగర్) మండలం బడాయిగడ్డకు చెందిన సింగం నాగేశ్వరరావు మండలంలోని ముకుందాపురంకు వచ్చి అదృశ్యం అయ్యాడు. ఎస్ఐ గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం బడాయిగడ్డ గ్రామానికి చెందిన సింగం నాగేశ్వరరావు ఆయన భార్య ఇందిరమ్మ సోమవారం ఉదయం శుభకార్యం కోసం మండలంలోని ముకుందాపురంకు వచ్చారు. ముకుందాపురంలోని ఫంక్షన్ హాల్ వద్ద దుస్తులు మార్చుకుని వస్తానని చెప్పి వెళ్లి పోయాడు. ఎంత సేపటికీ రాకపోవడంతో అక్కడ, బంధువుల వద్ద వాకబు చేసినా సమాచారం లేక పోవడంతో మంగళవారం ఇందిరమ్మ ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాలరావు తెలిపారు.

పోడు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో అటవీశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు నష్టపోకుండా పోడు భూముల సమస్యలు పరిష్కరించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతుల ప్రయోజనాలు, వారి జీవనోపాధిపై ప్రభావం పడకుండా పోడు భూముల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనర్హులకు పోడు భూముల కేటాయింపుల్లో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల కేటాయింపులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీశాఖ జిల్లా అధికారి రాజశేఖర్, నాగార్జునసాగర్ ఎఫ్‌డీఓ సంగీత, నాగభూషణం, ఎఫ్ఆర్ఓలు, తదితరులున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ సిబ్బంది

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆశాకార్యకర్తలకు ఆర్‌బీఐ, సీఎఫ్ఎల్ సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, సూపర్‌వైజర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

సుష్మాస్వరాజ్‌కు నివాళి

చింతపల్లి : మండల కేంద్రంలో మంగళవారం సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, రామకృష్ణ, శేఖర్, మహేష్, శ్రీశైలం, పాల్గొన్నారు.



సుష్మాస్వరాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అందరూ భాగస్వాములు కావాలి



అడవిదేవులపల్లి : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో మాట్లాడుతున్న పూర్ణచందర్



హాలియా : మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని వద్య తండాలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, మాజీ ఎంపీపీ జాన్ యాదవ్, ఏడీఏ శ్రీలక్ష్మి, నర్సింహ, రాంసింగ్, హరికృష్ణ, సరోజజగన్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటంపేట గ్రామంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ సుజాత, ఫారెస్ట్ ఆఫీసర్లు, ఆర్ఐ సునిత, ఏపీఓ శౌరిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నార

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు సైదానాయక్ అన్నారు. మంగళవారం రెండో రోజు వాటర్ డేలో భాగంగా గ్రామాల్లో తాగునీటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను శుభ్రం చేశారు.

హాలియా : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సందర్భంగా పలు వార్డుల్లోని ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, ఏఈఈ వెన్నెల్‌కుమార్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఉన్నారు.

అడవిదేవులపల్లి : ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ అడిషనల్ కలెక్టర్(లోకల్‌బాడీస్) పూర్ణచందర్ అన్నారు. మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించ ఆర్పించారు. కాగా రావుల గడ్డ నుంచి నడిగడ్డకు వెళ్లి రోడ్డును ఆయన పరిశీలించి నడిగడ్డలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగిరెడ్డి, ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఎంపీఓ మోసిన్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పెద్దవూర : పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీఓ మానె ఉమాదేవి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో రెండో రోజు మంగళవారం మండలంలోని చలకుర్తి, గర్నెకుంట, పొట్టివానితండా, కుంకుడుచెట్టుతండా, పాల్తీతండా, సీమానాయక్‌తండా, పెద్దవూర, బసిరెడ్డిపల్లి, బట్టుగూడెం తదితర గ్రామాల్లో ఓవర్, మినీ వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రంగా కడిగారు. వన నర్సరీలను పరిశీలించి, మొక్కలు నాటేందుకు తీస్తున్న గుంతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, అనిల్, ముంతాజ్ పాల్గొన్నారు.

పెద్దవూర : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీఓ డీటీటీ కృష్ణకుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ డే సమావేశానికి హాజరై మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని రికార్డులను, ఓపీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ సువర్ణకుమారి, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండు ఆవరణను ఎంపీడీఓ రాంరెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ రమేశ్‌బాబుల ఆధ్వర్యంలో శుభ్రం చేసి మొక్కలు నాటారు. అలాగే నీటి ట్యాంకులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమన్‌రెడ్డి, రేఖశ్రీధర్‌రెడ్డి, ఈట దాకునాయక్, సైదులు పాల్గొన్నారు. ౧.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు నివాళి



చింతపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. చిత్రంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, తదితరులు



మిర్యాలగూడ టౌన్ : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్ భార్గవ్



దేవరకొండ : స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలో మిర్యాలగూడ కార్పెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్, నాగార్జున, శ్రీనివాస్, అర్జున్, నాయకులు, పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి జయశంకర్

తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలోని రెడ్డికాలనీలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునచారి, పాల్గొన్నారు.

జయశంకర్‌కు ఎమ్మెల్యే నివాళి

చింతపల్లి : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బాలునాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ లింపల్లి వెంకటయ్య, నాగభూషణం, నర్సింహారెడ్డి, రియాజ్‌పాషా, శ్రీనివాస్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమనేత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ భార్గవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ జ్ఞానేశ్వరీ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి తదితరులున్నారు. అలాగే బకల్‌వాడీ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, నీల్య, చిన్నయ్య, వెంకయ్య, అజ్మత్, మాధవి, ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నీలిమ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులున్నారు. అలాగే పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు తాడిశెట్టి నరసింహా,అంకం చంద్రమౌళి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు కూరెళ్ల కృష్ణాచారి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విఠలాచారి, చేపూరి జగన్, శ్రీనివాస్‌చారి, రామకృష్ణ, బ్రహ్మచారి, వీరాచారి, యాదగిరిచారి, మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి హెచ్‌ఎం లిల్లీ థెరిస్సా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్యామలాదేవి, రేణుక, శ్రీనివాస్, జ్యోతి, చంద్రకళ పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సైదిరెడ్డి, సత్యనారాయణ, స్వామి, లక్ష్మీ, దశరథ నాయక్, విజయలక్ష్మీ, పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈఈ కార్యక్రమంలో ఏపీఓ యాట వెంకటేశ్వర్లు, ఏపీఎం లలిత, కార్యదర్శి విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత జయశంకర్

డిండి: తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని ఎంపీడీఓ ఎస్.డానియల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి నంతరం ఎంపీడీఓ మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ శ్యామ్‌నాయక్, జూనియర్ అసిస్టెంట్లు, ఎంపీడీఓ కార్యాలయ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం నాగేశ్వర్‌రావునాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి, బాలాజీ, నజీరుద్దీన్ పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బిక్షం రాజు అన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మిర్యాలగూడ టౌన్ : జీవితాన్ని తెలంగాణ బతుకుబాటగా మార్చిన ఉద్యమనేత ప్రొఫెసర్ జయశంకర్, స్వేచ్ఛగా తిరిగే బాట కోసం తిరుగుబాటు చేసిన ఉద్యమ గళం గద్దర్ అని విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ అన్నారు. మంగళవారం పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్, యుద్ధనౌక గద్దర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావంతుల వేదిక నాయకులు, విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

నిడమనూరు: ప్రొ.జయశంకర్ సార్ జయంతిని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బోనగిరి రమేష్, రాధాకృష్ణ, అంజి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులన్నింటిని నింపాలి

మిర్యాలగూడ : ఎడమకాల్వ పరిధిలో ఉన్న చెరువులను, కుంటలను వెంటనే సాగర్ నీటితో నింపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో సుమారు 4వేల చెరువులు ఉన్నాయని, ఇందులో కేవలంల కొన్ని చెరువులే అలుగులు పోస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్గొన్నారు.

పీత్యనాయక్ మృతి తీరని లోటు

చింతపల్లి : మండల పరిధిలోని దేన్యతండాకు చెందిన రమావత్ సీత్యానాయక్ మృతి తీరని లోటని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం గ్రామంలో ఆయన మృతదేహంపై ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూసణం, పవన్‌కుమార్, పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు రక్ష



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ

వేములపల్లి : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యాన్ని అందిస్తాయని సీడీపీఓ చంద్రకళ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వేములపల్లిలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపు శిశువుకి తల్లిపాలను తాగించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు తప్పకుండా తల్లిపాలను తాగించాలని ఆ తరువాత అనుబంధ ఆహారంతోపాటు తల్లిపాలను తాపించడం వల్ల బిడ్డకు ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఝాన్సీ, అంగన్‌వాడి టీచర్లు సుభద్ర, యాదమ్మ, విమల, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

దేవరకొండ : ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశ ంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికులది కీలకపాత్ర అని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువసేన అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొట్ట మురళి, సైదులు, కేశవులు తదితరులున్నారు.